జీవసాంకేతిక శాస్త్రం

1. జీవశాస్త్రం, సాంకేతిక శాస్త్రాన్ని సమ్మేళనం చేసి అభివృద్ధి చేసిన శాస్త్రం?

జ. జీవసాంకేతిక శాస్త్రం

2. కణాల్లోని భాగాలను, ఇతర సూక్ష్మజీవులను మానవాళి మేలు కోసం నియమితమైన పరిధిలో ఉపయోగించడాన్నేమంటారు?

జ. జీవసాంకేతిక శాస్త్రం

3. ఏదైనా ఓ పద్ధతి ద్వారా జీవులను ఉపయుక్తమైన పదార్థాన్ని తయారుచేయడానికి గానీ, కావాల్సిన రసాయన మార్పుకుగాని ఉపయోగించినట్లయితే అది ఏ శాస్త్రానికి ఉదాహరణ?

జ. జీవ సాంకేతిక శాస్త్రం

4. పునఃసంయోజక డీఎన్ఏ టెక్నాలజీలో అనేక సంక్లిష్ట చర్యలు వరుసక్రమంలో జరగడం వల్ల జన్యు స్వభావం సరిచేయడాన్నేమంటారు?

జ. జెనెటిక్ ఇంజనీరింగ్

5. రెండు లేదా అంతకంటే ఎక్కువ స్వజాతి లేదా విజాతి జీవుల నుంచి గ్రహించిన డీఎన్ఏ అణువులను ఒక దానితో ఒకటి కలుపగా ఏర్పడిన డీఎన్ఏను ఏమంటారు?

జ. పునఃసంయోజక డీఎన్ఏ

6. డీఎన్ఏ టెక్నాలజీలో డీఎన్ఏ అణువును కావాల్సిన ప్రాంతాలకు విచ్ఛిన్నం చేయడంగానీ, మరో అణువుతో కలపడం వల్ల ఉత్పన్నమైన జన్యు పదార్థాన్నేమంటారు?

జ. ఆర్‌డీఎన్ఏ(రీ కాంబినెంట్ డీఎన్ఏ)

7. ప్రకృతిలో సహజంగా లభించని DNA భాగాల సంయోజకాలను తయారు చేసే పద్ధతి?

జ. రీకాంబినెంట్ DNA

8. లైగేజ్ అనే ఎంజైమ్ సహాయంతో పరిపూరక అతుక్కునే కొసలు కలిగిన దాత DNA, వాహక DNA లు అతుక్కోవడం వల్ల ఏర్పడిన సంకర DNAను ఏమంటారు?

జ. RDNA లేదా పునఃసంయోజక DNA లేదా కైమరిక్ DNA

9. RDNA కలిగిన బాక్టీరియాల కణాలను వేటిని ఉపయోగించి గుర్తిస్తారు?

జ. జన్యు మార్కర్‌లు

10. సులభంగా గుర్తించగలిగే జన్యు లక్షణాన్ని వ్యక్తపరిచే వాటిని ఏమంటారు?

జ. జన్యుమార్కర్‌లు

11. RDNA టెక్నాలజీలో ఉపయోగించే ఎంజైములు?

జ. ఎండోన్యూక్లియేజ్‌లు, ఎక్సోన్యూక్లియేజ్‌లు, లైగేజ్‌లు

12. RDNA టెక్నాలజీ విజయవంతం కావడానికి కారణం?

జ. రిస్ట్రిక్షన్ ఎండోన్యూక్లియేజ్‌లు కనుక్కోవడమే

13. ఎండో న్యూక్లియేజ్ ఎంజైములు DNAను కత్తిరించి ఖండాలను ఏర్పరచడాన్నేమంటారు?

జ. అణు కత్తెరలు

14. కొన్ని ఎండోన్యూక్లియేజ్‌లు పరిమిత ప్రాంతాల్లోనే DNAను కత్తిరిస్తాయి. ఆ ప్రాంతాలనేమంటారు?

జ. రిస్ట్రిక్షన్ సైట్స్

15. రెండు పోగుల మీద ఒకేలా చదవగలిగిన న్యూక్లియోటైడ్ల అమరికను ఏమంటారు?

జ. పాలిండ్రోమ్స్

16. క్లోనింగ్ వాహకాలు అని వేటినంటారు?

జ. లైగేజ్‌లు

17. చాలా బాక్టీరియాల్లో క్రోమోజోములు గాక అదనంగా ఉండే అనేక వృత్తాకార DNA ప్రతులు?

జ. ప్లాస్మిడ్లు

18. సంకరపు వాహకాలు?

జ. కాస్మిడ్లు

19. ప్లాస్మిడ్లు, బాక్టీరియోఫేజ్ల లక్షణాలు రెండూ కలిగిన వాహకాలు?

జ. కాస్మిడ్లు

20. జన్యువును అసంఖ్యాకమైన ప్రతులుగా అభివృద్ధి పరచడానికి ఉపయోగించే పద్ధతి?

జ. పొలిమరేజ్ చైన్ రియాక్షన్

21. DNA హైడ్రోజన్ బంధాలు విచ్ఛిన్నమై DNA ఏకపోచ శకలాలుగా మారే ఉష్ణోగ్రత?

జ. $94^{o}C$

22. ఔషదాల ఉత్పత్తి, హార్మోన్లు, కృత్రిమ టీకాలు, జన్యు పరివర్తన చెందిన జంతువుల, వృక్షాల ఉత్పత్తిలో వినియోగించే టెక్నాలజీ?

జ. RDNA టెక్నాలజీ

23. పరిశ్రమల్లో పాటించే సూక్ష్మజీవ సాంకేతిక శాస్త్రానికి చెందిన రెండు ముఖ్య విధానాలు?

జ. కిణ్వనం, స్వేదనం

24. పారిశ్రామికంగా వేటిని ఉపయోగించి కిణ్వనం ద్వారా ఇథనాల్ను తయారు చేస్తారు?

జ. ఈస్ట్, సాకరోమైసిస్ సెర్వీసిమై

25. సూక్ష్మజీవులనుపయోగించి స్వేదన ప్రక్రియ ద్వారా తయారుచేసే పానీయాలు?

జ. విస్కీ, బ్రాందీ, రమ్

26. కిణ్వన పద్ధతిలో తయారు చేసే పానీయాలు?

జ. బీర్, వైన్, సేక్

26. స్ట్రెప్టోమైసిన్ ఆంటిబయాటిక్ను కనుగొన్న శాస్త్రవేత్త?

జ. వాక్స్మన్

27. ఫంగల్ సూక్ష్మ జీవనాశకానికి ఉదాహరణ?

జ. నిస్టాటిన్ గ్రిసియోపుల్విన్

28. ఆహార నాళంలోని ఆరోగ్యవంతమైన బాక్టీరియాను సూచించే పదం?

జ. ప్రోబయాటిక్స్

29. స్నేహ పూరిత బాక్టీరియాగా వేటిని అభివర్ణిస్తారు?

జ. ప్రోబయాటిక్స్

30. హానికర బాక్టీరియాలకు పోటీదారులుగా వేటిని ఉపయోగించి, బాక్టీరియాలను అతిధేయి దేహం నుంచి తొలగిస్తారు?

జ. ప్రొబయాటిక్స్

31. ప్రొబయాటిక్స్‌గా ఉపయోగించే బాక్టీరియల్ సమూహాలేవి?

జ. లాక్టోబాసిల్లస్, బైఫిడో బాక్టీరియా

32. హార్థిక, మస్తిష్క రక్తనాళాల్లో ఏర్పడే గడ్డలను కరిగించడానికి ఉపయోగించే ఎంజైములు?

జ. స్ట్రెప్టోకైనేజి

33. స్ట్రెప్టోకైనేజీ ఎంజైమును ఏ బాక్టీరియా నుంచి సంగ్రహిస్తారు?

జ. స్ట్రెప్టోకోకస్ పయోజీన్స్

34. రెనిన్లను పారిశ్రామికంగా వేటి ద్వారా తయారుచేస్తారు?

జ. మ్యూకార్ ప్లసిలస్

35. పచ్చజ్వరం, పొంగు, రూబెల్లా, గవద బిళ్లలు వంటి వ్యాధులకు నిరోధకంగా ఉపయోగించే వాక్సిన్‌లు?

జ. ఎటిన్యువేటెడ్ హోల్ ఎజెంట్ వాక్సీన్లు

36. ఫ్లూజ్వరం, కలరా, బ్యుబోనిక్ ప్లేగు, హెపటైటిస్'ఎ' కు ఉపయోగించే వాక్సీన్‌లు?

జ. ఇనాక్టివేటెడ్ హోల్ ఏజెంట్ వాక్సీన్లు

37. సూక్ష్మజీవుల నుంచి వివక్తత గావించిన చైతన్య రహిత బాహ్య విషకారకాలనేమంటారు?

జ. టాక్సాయిడ్లు

38. టెటానస్, ధనుర్వాతం నిరోధానికి ఉపయోగించే వ్యాక్సీన్లు?

జ. టాక్సాయిడ్ వాక్సీన్లు

39. మానవ ప్రయత్నంగా మొట్టమొదటి r-DNA టెక్నాలజీ ద్వారా రూపొందించిన హార్మోన్ ?

జ. ఇన్సులిన్

40. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించడం, కాలిన గాయాల చికిత్సకు ఉపయోగపడే హార్మోన్?

జ. ఎరిత్రోపాయిటిన్

41. జీవసాంకేతిక సూక్ష్మజీవులనుపయోగించి తక్కువ ధరకే ఉత్పత్తి చేస్తున్న హార్మోన్?

జ. సోమాటోస్టాటిన్

42. వైరస్ సంక్రమణాన్ని ఎదుర్కోవడానికి జంతు కణాల నుంచి ఉత్పతి చేసిన వైరస్ వ్యతిరేక ప్రోటీన్లనేమంటారు?

జ. ఇంటర్ ఫెరాన్లు

43. ఇంటర్ ఫెరాన్లను మొదటిసారిగా గుర్తించి వేరుపరిచినవారు?

జ. వెసాక్, లిండర్‌మాన్

44. నిర్దేశించిన లింఫోసైట్లు క్లోను ద్వారా ఉత్పత్తి అయిన ప్రతిదేహాలను ఏమంటారు?

జ. మోనోక్లోనల్ ప్రతిదేహాలు

45. మోనోక్లోనల్ ప్రతిదేహాలను తయారు చేసినవారు?

జ. జీ.ఎఫ్, కోహ్లర్, సి. మిల్‌స్టీన్

46. ఎరిత్రోపాయిటిన్ అనే హార్మోను తయారీ వేటి ద్వారా జరుగుతుంది?

జ. రిట్రో పెరిటోనియల్ అవయవాలు

47. వైరస్ సంక్రమణ అతిధేయి కణాలు ఉత్పత్తి చేసి, స్రవించే ఆల్ఫా గ్లైకోప్రొటీన్ అణువులు?

జ. ఇంటర్ ఫెరాన్లు

48. 'హైబ్రిడోమా టెక్నాలజీ' విధానం దేనిపై ఆధారపడుతుంది?

జ. దేహకణాల సంకరీకరణం

49. హై బ్రిడోమా టెక్నాలజీ విధానంలో లింఫోసైట్లను దేని నుంచి సంగ్రహిస్తారు?

జ. ఎలుక ప్లీహం

50. సూక్ష్మజీవులైన 'యాషిబయా గాసిపి', 'స్ట్రెప్టోమైసిస్ ఒలివేసియస్'ను ఉపయోగించి ఏ విటమిన్లను ఉత్పత్తి చేస్తారు?

జ. రైబోఫ్లేవిన్, సైనకోబాలమైన్

51. సూక్ష్మజీవులు ఉపయోగించుకునే ప్రాథమిక జీవక్రియా ఉత్పన్నకాలు?

జ. విటమిన్లు

52. సూక్ష్మజీవులు ఉపయోగించుకునే ద్వితీయ జీవక్రియా ఉత్పన్నకాలు?

జ. ఆంటిబయాటిక్స్